కర్నూలు | నంద్యాల
వార్త
23 డిసెంబర్ , 2024 సోమవారం పేజీలు 4

## భక్తులతో పోటేత్తిన.. మల్లన్న క్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్22, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండు కుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపో యాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భకు ్తలు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటూ స్వయనా ఏర్పాట్లపై భక్తులతో ముఖాముఖి సంబాషించారు.

## క్షేత్రపరిదిలో అన్యమత..
## కార్యకలాపాలు నిషేదం..!




**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్22, ప్రభాతవార్త**

దేవదాయ దర్మదాయశాఖ నిబందనలు అనుసరించి శ్రీశైలక్షేత్ర పరిదిలో అన్యమత ప్రచారం, అన్యమతాలకు సంబందించిన కార్యకలాపాలు, అన్యమత చిహ్నాలు ప్రదర్శించడం మొదలైనవాటిని పూర్తిగా నిషేందించడం జరిగిందని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాదికారి యం. శ్రీనివాసరావు ఆదివారంనాడు తెలిపారు. అదే విధంగా అన్యమత సూక్తులను, చిహ్నాలను, బోధనలను మరియు అన్యమతానికి సంబందించిన ఫోటోలను కలిగిఉన్న వాహనాలను కూడా క్షేత్రపరిదిలోకి అనుమతించడం జరుగదని స్ఫష్టం చేసారు. అదే విధంగా క్షే త్రపరిదిలో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగానీ అన్యమత ప్రచారాలకు, అన్యమత కార్యక్రమాలకు సహకరించడం కూడా చట్టం ప్రకారం నేరమేనని చెప్పారు. కావున నిబందనలను ఉల్లఘించి, విరుద్దంగా ప్రవర్తించినయెడల చట్ట ప్రకారం తగు చర్యలు

## అంతా ఉత్తుత్తి.. ప్రచారమే..!

- రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని 15 రోజులుగా ప్రచారం
- ప్రభుత్వ కార్యాలయల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న లబ్ధిదారులు
- మార్గదర్శకాలు రాలేదంటున్న అధికారులు
- గతంలో ఆమోదించిన వాటిని పట్టించుకోని కూటమి ప్రభుత్వం

కొత్త రేషన్‌కార్డుల కోసం, కొత్త పింఛన్ల కోసం ఎంతోమంది అర్హులైన లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో అర్హులైన లబ్ధిదారులు కొత్త రేషన్‌కార్డు, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ దరఖాస్తులను స్వీకరించి తమకు రేషన్‌కార్డు, పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. అయితే ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అధికారులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరుపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



**హాలహర్వి, డిశంబర్22, ప్రభాతవార్త;**

కొత్త రేషన్‌కార్డుల కోసం, పింఛన్ల మంజూరు కోసం గత యేడాది డిసెంబర్ వరకు ఆయా గ్రామాల సచివాలయాల్లో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. అర్హత కలిగిన వారికి నంబర్‌లను కూడా కేటాయించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది. ఆలూరు నియోజకవర్గంలో కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దాదాపు 3500 మంది దరఖాస్తులు చేసుకున్నారు. లబ్ధిదారుల దరకాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరిచినా ఇంతవరకు కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ యేడాది కాలంలో కొత్తగా వివాహం చేసుకున్న వారు, ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర తరగతుల వారు కొత్త రేషన్‌కార్డుల కోసం, పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం లేక ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్‌కార్డుల్లో కనీసం మార్పులు, చేర్పులు చేసుకోవడానికి కూడా అవకాశంలేదని ప్రజలు వాపోతున్నారు. కార్డులో కుటుంబ సభ్యులు మరణిస్తే వారి పేరున కార్డు ఉంటే వారు ఈకేవైసీ చేస్తే గానీ ఇతర సదుపాయాలు అందడంలేదు. రేషన్‌కార్డు తదుపరి కుటుంబ పెద్ద పేరును మార్చడానికి కూడా ఇంతవరకు ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలో 50 దాటిన వారికి కూటమి ప్రభుత్వం పింఛన్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు రాకపోవడంతో వారికి కూడా ఎదురుచూపులు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు కోసం మార్గదర్శకాలు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అజ్మీర్ దర్గా ఉరుసుకు వెళ్లె భక్తులకు ప్రత్యేక రైలు..!

**నంద్యాల, డిశంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల పార్లమెంటులోని ముస్లీంలకు రల్వే శాఖ శుభవార్త అందించిందని నంద్యాల జిల్లాలోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ ల మీదుగా అజ్మిర ఉరుసు కోపసం వెల్లె భక్తులకు కేంకరద రైల్వే శాఖ స్పెషల్ రైలు సౌకర్యము కల్పించిద్దని పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి చెప్పారు. అదివారము అమె మాట్లాడుతూ దక్షిన మ్దయ రైల్వే ట్రెయిన్ నెంబరు 17119-07120 తిరుపతి మదార్‌జంక్షన్ రైల్వే స్టేషన్ నంద్యాల జిల్లాలోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 02-1-2025 (గురువారమయు) మద్యహ్నానం 1.50నిమిషాలకు బయలుదేరి అజ్మీర్‌కి 04-1-2025 శనివారము రోజు ఉదయంయ 4గంటలకు చేరుకుంటుందని అజ్మీర్‌లోని ఉరుసు తదనంతరము మళ్లీ తిరుగుప్రయాణములో 9-1-2025 గురువారము ఉదయం 4.30నిమిషాలకుఅర్మిర్‌లోబయలు దేరి డోన్ జంక్షన:కి 10-1-2025 శుక్రరవారము మద్యహ్నానము2.35గంటలకు చేరుకుంటుందని చెప్పారు. ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగ పూర్ భోపాల్, మార్గంలో అజ్మీర్‌కు వెళ్లుతుంది. ఇదే రైలు కర్నలు మీదుగా వెళ్లుతుందని కాబట్టి నంద్యాల జిల్లా వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణము చేయవచ్చని చెప్పారు.





## పరపతికి అధికారుల.. 'సహకారం'..!

- సహకార సొసైటీలల్లో మళ్లీ అధికారుల పాలన..
- ఆరు నెలల పాటు సహకార సంఘం ఎన్నికలు వాయిదా..
- ఎన్నికలపై ఆసక్తి చూపని కూటమి ప్రభుత్వం..
- గత ఐదేళ్లగా అధికారుల చేతిలో సొసైటీల నిర్వహణ..

2లో

"సహకార సంఘాల్లో కమిటీలపై ఊగిసలాటకు తెరపడింది.. కారణం సహకార సంఘాల్లో ఎన్నికలు జరుగుతాయని ఎదురు చూసిన కూటమి ద్వితీయశ్రేణి నాయకుల ఆశలు నిరాశలయ్యాయి..ఈ సంఘాలకు ఆరు నెలల పాటు ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసింది..గత ఐదేళ్లగాఅధికారుల చేతుల్లో సొసైటీల నిర్వహణ కొనసాగింది..ఎన్నికలు నిర్వహించే వరకు త్రిసభ్య కమిటీలను నియమించనున్నారు.. ఆ దిశగాకూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం..ఈ సహకార సంఘాలకు(సింగల్‌విండో) 2013 ఫిబ్రవరి నెలలో ఎన్నికలుజరిగి పాలక వర్గాలు ఏర్పడ్డాయి.. 2018లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దీనిని వాయిదా వేసింది..అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సహకార(సింగిల్‌విండో) ఎన్నికలు జరపకుండా వాటి స్థానంలో త్రిసభ్య కమిటీలతోకాలం గడిపేసింది.. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికలు నిర్వహిస్తారని ద్వితీయశ్రేణి నాయకులు ఎదురు చూస్తుండగా స్పెషల్ ఆఫీసర్ల పాలనలో సహకార సంఘాలను ఉంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. తాజాగా స్పెషల్‌ఆఫీసర్లను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం తో సహకార సంఘాల పదవులపై ఆశలు పెట్టుకున్ననేతలు నిరుత్సాహంలో మునిగిపోయారు..ప్రతి సహకార సంఘానికి ముగ్గురు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తారు.. అందులో ఒక అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులకు అవకాశం ఉంటుంది"..

కోసిగి, ప్రభాతవార్త :

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు తప్పనిసరి

**ఆదోని డిసెంబర్22, ప్రభాతవార్త :**

విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడ పోటీల్లో తప్పనిసరిగా పాల్గొనాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం సైన్స్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ జనరేషన్ ఆక్టివిటీస్ 202425 యాన్యువల్ జోనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే పార్థసారథి, రోటరీ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ చిన్నపరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ దశరథ రామిరెడ్డి, అధ్యక్షుడు సందీప్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సునీల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. పోటీలు ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే పార్థసారథి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, యూత్ ఆఫీసర్ సాబిర్ అహ్మద్ కాగడ ను చేత పట్టుకుని గ్రౌండ్లో తిరిగి ఆటల పోటీలను ప్రారంభించారు. ఆటల పోటీల్లో 40 స్కూళ్ల నుండి దాదాపు 1500 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు



సందీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైతున్యాన్ని వెలుగు తీసేందుకు క్రీడ పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు మానసికంగా చాలా దృఢంగా ఉంటారని కొనియాడారు. క్రీడాకారుల కోసం ఆదోనిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఫుట్బాల్, త్రో బాల్, కబడ్డీ, డాడ్జ బాల్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్, కోకో, టెన్నికాయిట్ ఆటల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కప్పులతోపాటు సర్టిఫికెట్ అందజేశారు. క్రీడా పోటీలు సజావుగా సాగేందుకు 60 మంది వ్యాయామ ఉపాధ్యాయుల సహకారం యనలేనిదని, పార్టీలను ఘనంగా సన్మానించారు. క్రీడా పోటీలు పాల్గొనందుకు వచ్చిన విద్యార్థి విద్యార్థులకు భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు యూత్ ఆఫీసర్ రాజేష్ జైన్, సభ్యులు శ్రీధర్ రెడ్డి, భరత్ షా, ప్రశాంత్ గాంధీ, సుబ్బయ్య, బసవరాజు, వీరేష్ స్వామి, పద్మనాభయ్య శెట్టి, శేషయ్య, నితిన్, శివరాం, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## డిలాపడ్డా జనసైనికుల.. యువ నాయకత్వం..!?

- నియోజకవర్గంలో డిలాపడ్డా జన సైనికుల సేవలు
- నామినేటేడ్ పదవులో ఆశించిన అవకాశం లేక డిలాపడ్డా యువ నాయకత్వం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు తూట్లు..
- నియోజకవర్గస్థాయిలో కనుమరుగవుతున్న జనసేన జెండా
- రాజకీయంలో చక్రం తిప్పలేని నాయకత్వ లోపాలు

మానేత రాష్ట్రానికి యువ ముఖ్యమంత్రి అవతారని ఆశపడ్డా జనసైనికులకు రాష్టంలో ఎన్‌డిప కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దిక్కుతోచని పరిస్థితిగా నెలకొందని చెప్పవచ్చు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గంలో జనసైనికుల సేవలు నమ్ముకున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందించాల్సిన కీలకనేత ఆ నియోజకవర్గం లో కనుచూపు మేర కనిపించడం లేదు. ఇటివలే కాలంలో రాష్టలో విడతల వారిగా నామినేటేడ్ పదవులు అత్యధిక సంఖ్యలో ఎన్‌డిప ప్రభుత్వం విడుదల చేసింది. శ్రీశైలం నియోజకవర్గంలో జనసైన్యం కోసం యువ ఉత్సహంతో పనిచేసిన కొందరికి ఆశించిన పదవులు రాకపో వడంతో యువ రాజకీయ నాయకత్వం డీల పడిందని చెప్పవచ్చు.

**ఆత్మకూరు, డిసెంబర్22, ప్రభాతవార్త:**

పదవులు వచ్చిన రాకపోయిన నియోజకవర్గ స్థా యిలో జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు సేవలు అందించాలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయం ఉందని చెప్పవచ్చు. రాష్ట్రంలో ఎన్‌డిప కూటమి ప్రభుత్వం సమయన్వంతో పనిచేసుకుంటూ వెళ్తూన్న శ్రీశైలం నియోజకవర్గంలో జన సైనికుల రాజకీయం ఉత్స హంతో ప్రజలోకి వెల్లడం లేదు. నియోజకవర్గ స్థాయిలో రాజకీయ చక్రం తిప్పాల్సి న ఆ నాయకుడు ఆ మండలం దాటి ముందుకు రావడం లేదు. పదవులు లేకపోయిన పార్టీ కోసం పనిచేస్తామన్న నాయకులకు ఎక్కడా అవకాశాలు రావడం లేదు. ఓటు బ్యాంకు ఉన్న ముఖ్య నేతలకు అయిన జనసేన పార్టీలో శ్రీశైలంనియోజకవర్గంలో నామినేటేడ్ పదవులో అవకాశం ఇస్తారా అనే విషయం కొనసాగుతుంది. ఏదిఏమైన్నప్పటికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలకు నియోజకవర్గంలో తూట్లు పోడుస్తున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి.

## నంద్యాల టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్సర్స్..
## ఆపరేషన్ నిర్వహణ

: సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిళ్ళు స్వాధీనం..
2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్

**నంద్యాల, డిశంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారి ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ గారు, స్థానిక పోలీసులు మరియు క్యూఆర్టి సిబ్బంది బృందాలుగా ఏర్పడి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనగర్ నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనగర్ నందు నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.



# పరపతికి అధికారుల.. 'సహకార'ం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
గ్రామీణ ప్రాంతాలో ్లని రైతులకు, ప్రజలకు పరపతి(రుణం) సౌకర్యం కలిగించేందుకు, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్‌కు, ఎరువులు,పురుగు మందులు, విత్తనాలు తక్కువ ధరల్లో రైతులకు అందించేందుకు సహకార సంఘాలు ఏర్పాడ్డాయి.. రాష్ట్రంలో, జిల్లాలో కూడా 1964 సహకార చట్టం కిందనే ఎక్కువగా సొసైటీలు నడుస్తున్నాయి..ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్నింటికీ మూలంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(కెడిసిసిబి) ఉంది..కాగా జిల్లాల విభజన అనంతరం నంద్యాల జిల్లాకు ప్రత్యేకంగా కేంద్ర సహకార బ్యాంకు ఏర్పడనందున ప్రస్తుతం కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కిందనే ఈ సొసైటీలన్ని నడుస్తున్నాయి.. వీటన్నింటికి 2013లోకాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది..కాగా 2018 ఫిబ్రవరి నాటికి వీటి పదవీకాలం పూర్తి అయ్యింది.. అయితే అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయనే కారణంతోసహకార ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేసి పాలక వర్గాలకు గడువును పెంపు చేసింది..అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది..కాగా అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అప్పటి వరకు సహకార సంఘాలకు ఉన్న పాలక వర్గాలను రద్దు చేసింది.

వాటి స్థానంలో సొసైటీలకు త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసి తమకు అనుకూలంగా ఉన్న నాయకులను ఆయా స్థానాల్లో నియమించిపరిపాలన చేసింది.. వైసీపీ ఉన్న ఐదు సంవత్సరాలల్లో త్రిసభ్య కమిటీలే పాలన కొనసాగించాయి..దీంతో ఈ సహకార ఎని ్నకలుఎప్పటికప్పుడు వాయిదా పడుతు వచ్చాయి.. ఎన్నికలు లేకపోవడం, నాయకులు త్రిసభ్య కమిటీల్లో చేరి పలు అవకతవకలు, చేతివాటంప్రదర్శిస్తుండడంతో సొసైటీల పనితీరు మందగించింది..జిల్లాల్లో పలు సొసైటీల్లో నాయకులు నిబంధనలకు విరుద్ధంగా నూతన ఉద్యోగులనుచేర్చుకోవడం, సొసైటీల నిధులను విచ్చలవిడిగా రుణాల కింద పంపిణీ చేయడం కూడా ఆ సొసైటీల సామర్థ్యాన్ని కాస్తా దెబ్బతీసిందనిచెప్పవచ్చు..అయితే కొంతమంది నాయకులు మాత్రం ప్రతిష్టాత్మకంగా పనిచేసి సొసైటీల పనితీరును మెరుగు పరిచారనడంలో సందేహంలేదు.. మొత్తానికి రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లల్లో సహకార సంఘాలకు ఎని ్నకలు నిర్వహించకపోవడం ఆ రంగానికి కొంతఇబ్బందికరంగానే పరిణమించింది..రైతుల ప్రయోజనాలే పరమావధిగా సొసైటీలు పనిచేయాలి..అయితే ఇందుకు గత పాలకులు దీనికి
తిలోదకాలు ఇచ్చారు..ముఖ్యంగా రైతులకు, సొసైటీలకు మధ్య దూరం పెంచే నిర్ణయాలతో సరిపెట్టి సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా దొడ్డిదారిన కమిటీలను నియమిస్తూ కాలయాపన చేసింది..

**కూటమి ప్రభుత్వంలో ప్రత్యేకాధికారుల పాలన:**
ఇకపోతే 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజెపి, జనసేనలతో కలిసి తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది.. దీంతో కమిషనర్ ఆదేశాల ప్రకారం వారి సూచనల మేరకు సహకార సంఘాల్లో త్రిసభ్య కమిటీలకు నాయకత్వం వహిస్తున్న వారు రాజీనామా చేసారు. సహకార శాఖలో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులను ఆయా సొసైటీలకు ప్రత్యేకాధి కారులుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.. వారు సహకార సంఘాల పనిని పర్యవేక్షిస్తూ అలాగే ఎని ్నకలకు కూడా జాబితాలను సిద్ధం చేసే క్రమంలో నిమగ్నమయ్యారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు అన్ని సొసైటీలు డిజిటలైజేషన్ కిందకు వస్తున్నాయి..

అన్ని సొసైటీల్లో ఓటర్ల జాబితాలు కూడా నిర్ణీత అర్హతల ప్రకారం సిద్ధం అవుతున్న నేపథ్యంలో శనివారం నాటికే ప్రత్యేకాధికారులకాల పరిమితి పూర్తి అయింది.. కాగా వారికే మరో ఆరు నెలల పాటు పాలన అందించాలని కాల పరిమితిని పెంచుతూ ఉత్తరు ్వలు జారీ అయ్యాయి..ఎని ్నకల జాబితాలు సిద్దమవుతున్న తరుంలో పోటీకి రెడీ అయిన పలువురు అధికార పార్టీనేతలు తాజా ఉత్తర్వులతోనిరాశలకు లోనయ్యినట్లు తెలుస్తోంది..అయితే ప్రత్యేకాధికారుల పరిపాలన ఆరు నెలలు పొడిగించిన ప్రభుత్వం అదే ఉత్తర్వుల్లోమధ్యలో ఎని ్నకలు నిర్వహిస్తే పాలకవర్గాలు బాధ్యతలు చేపడుతాయని సూచించడంతో ఎన్నికలు కూడా త్వరలోనే జరిగే అవకాశాలుఉన్నట్లు పార్టీల నాయకులు సంబరపడుతున్నారు..అంతేకాక ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఎని ్నకల నిర్వహణ ఉంటుందని సహకారశాఖ అధికారులు తెలుపుతున్నారు.. ఏదిఏమైనప్పటికీ 2018 నుంచి ఎని ్నకలు జరగకపోవడం సహకార సంఘాల పనితీరును ప్రభావితం చేసిందన్న మాట వాస్తవం..

# తిరుమల తిరుపతి తరహాలో.. నల్లమల్ల తిరుమల కొండ..!

: భక్తుల సందడిలో విశేష పూజలు

: ఈ దేవాలయానికి తప్పనిసరిగా అటవీ అనుమతులు

: చరిత్రగా చెప్పే తిరుమల కొండపై ప్రత్యేక కథనం









**ఆత్మకూరు డిసెంబర్22 ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి తరహాలో నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తుల సందడి నెలకొంది ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసం వచ్చిందంటే తప్పనిసరిగా భక్తాదులు అక్కడికి వెళ్లి నమ్ముకున్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు పాఠకులు ఎక్కడ ఈ దేవాలయం ఉందని అనుకుంటున్నారా అయితే ఇప్పుడు పూర్తి వివరాలతో తెలుసుకుందాం... నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్ లోని తూర్పు నల్లమల్ల కొండల్లో తిరుమలేశ్వరుడు స్వామి ఆలయం ప్రసిద్ధి కాంచింది. ఎన్నో దశాబ్దాల నుంచి పూర్వం పెద్దలు తిరుమల తిరుపతి కన్నా ముందుగా ఇక్కడే వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు చేసేవారని ఈ ప్రాంతం భక్తాదుల నమ్మకం ఆత్మకూరు నుంచి దాదాపుగా అటవీ మార్గంలో 120 కి మీటర్ల వరకు ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుంది అత్యధికంగా ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొందరు భక్తులు ఈ తిరుమల కొండ లో వెలిసిన వెంకటేశ్వర స్వామికి కులదైవంగా ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు ఆ కుటుంబాలలో వివాహ శుభకార్యాలు మరియు ఇతర కార్యక్రమాలు జరుపుకోవాలని ముందుగా ఆ తిరుమలేశ్వరుని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలని భక్తుల నమ్మకం ప్రతి శనివారం భక్తులు అక్కడికి వెళ్లాలంటే అటవీశాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి లేకపోతే భక్తులకు అటవీ కేసులు తప్పు నిషేధమైన ప్రాంతంలో తిరుమలేశ్వరుడు స్వామికి విశేష పూజలు పెద్దపులుల అభయారణ్యం పరిధిలోని నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్లో తిరుమలేశ్వరుడు స్వామికి తిరుమల కొండ లో నిత్యం పూజలు అందించేందుకు అటవీ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది నల్లమల్లలో వన్యప్రాణి జంతుజాలం సంరక్షణ ఉండడంతో పెద్ద పులులు వెలుగుబంట్లు వివిధ రకాల జాతర జంతువులు ఆ ప్రాంతంలో ఉండడంతో భక్తులపై వన్యప్రాణులు చేసే దాడిని అరికట్టే విధంగా ముందస్తుగానే అటవీ శాఖ అధికారులు భక్తాదులకు పలు సలహాలు సూచనలు అందిస్తారు నల్లమల లో ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుమల కొండ లో వెలిసిన తిరుమలేశ్వరుని ఆశీస్సుల కోసం శనివారం భక్తుల సందడితో కిటకిటలాడి ప్రత్యేక అలంకరణలో తిరుమలేశ్వరుడు స్వామి దర్శన భాగ్యం కల్పించారు

# ఎస్ పి జి పాలెం.. సిఎస్ఐ చర్చిలో.. క్రిస్మస్ సంబరాలు

: ప్రపంచానికి చాటి చెప్పే విధంగా క్రిస్మస్ వేడుకలు

: ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పండుగలాగా జరుపుకుందాం

: ఆత్మకూరు పట్టణంలో సిఎస్ఐ చర్చి ఆవరణంలో సంబరాలతో క్రిస్మస్







**ఆత్మకూరు డిసెంబర్22 ప్రభాతవార్త :**
ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎస్ పి జి పాలెం సి ఎస్ ఐ చర్చి ప్రాంగణంలో పండగలగా క్రిస్మస్ సంబరాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు ముందుగా దాతలు సగినేల రత్నమ్మ సగినేల ఏసన్న పెద్ద కుమారుడు సగినేల రవికుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించుకున్నారు సంఘంలోని పెద్దమనుషులకు నూతన వస్త్రాలు ధరించి పూలమాలలు దుశాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమాలు విందు భోజనం ఏర్పాట్లు ఆలయంలో కొవ్వొత్తులతో ఏసుక్రీస్తు భక్తి గీతాలతో చిన్నారుల కోలాటంతో కోలాహలంగా క్రిస్మస్ వేడుకలను ఆత్మకూరు పట్టణంలోని ఎస్ పి జి పాలెం లో ఎంతో గొప్పగా సంఘం సమక్షంలో నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా రెవరెండ్ కలుబండి త్యాగరాజు బాబు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా వ్యాఖ్య పరిచర్యను బోధించారు పిల్లాపాపలతో కలిసి భక్తిశ్రద్ధలతో ముందస్తుగానే క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు సంఘ పెద్దలు మురహరి కర్ణాకర్ మురహరి సుందరావు మురహరి మల్లయ్య మురహరి జయన్న బందెల నాగన్న మురారి దేవదాసు మురహరి సురేష్ కుమార్ అన్నలదాసు ఆమోసు మేకల దానమయ్య మరియు సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలి...



**వెల్దుర్తి, డిసెంబర్22, ప్రభాతవార్త :**
సీపీఐ వెల్దుర్తి పాత బస్టాండ్ లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాజ్యసభ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్త్ రఫ్ చేసి, జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆదివారం వెల్దుర్తి పాత బస్టాండ్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు కంపెనీల చేతుల్లో పెట్టి, సంపదను అంబానీ ఆదాని లకు దోచిపెడుతూ ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, భావం పేరుతో, భాష పేరుతో, దేవుని పేరుతో, దేశభక్తి పేరుతో తినే తిండి పైన, కట్టుకునే బట్టపై ఆంక్షలు విదేస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి ఒక ప్రణాళికాబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నదన్నారు. స్వతంత్ర సంస్థలైన సిబిఐ , ఈడి, ఎన్నికల కమిషన్ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చలాయిస్తూ ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. నిన్నటి వరకు రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పది అనే దుష్ప్రచారానికి సంఘ పరివార్ ను మోడీ ప్రభుత్వం ఉసిగొల్పుతోందన్నారు. ఒకవైపు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ అధికారాన్ని చలాయిస్తున్న భారతీయ జనతా పార్టీ భారత జాతి ముద్దుబిడ్డ, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తలుచుకుంటే ఏమొస్తుంది అంటూ అవాకులు చెవాకులు పేల్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాటల వెనుక ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా దాగి ఉన్నదన్నారు. మనసు నిండా మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించే బిజెపి నేతలకు రాజ్యాంగబద్ధ పదవుల్లో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాత్రలేని బిజెపి నేతలు దేశం, దేశభక్తి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దేశ స్వాతంత్రం కోసం అవిశ్రాంత పోరాటం సాగించిన జాతిపిత గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు స్వాతంత్ర సమరయోధుల క్యారెక్టర్ అసాసినేషన్ కు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అమిత్ షా ఒక ఉద్దేశపూర్వకంగానే భారత రాజ్యాంగం స్థానంలో సనాతన ధర్మాన్ని చొప్పించేందుకే అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు. దేవుడు దైవం కలవారల సృష్టినని మనుషులంతా ఒకటేనని మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో తగలబెట్టి బుద్ధిజాన్ని స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను అమిత్ షా లాంటి ఆర్థిక నేరగాళ్లు ఆపలేరని అన్నారు. తక్షణం అమిత్ షా ను మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేసి, భారత జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి రాజు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిలిపి కృష్ణ .వెంకటేశ్వర్లు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధీర్ నాయుడు మనోహర్ నాయుడు యువకులు తదితరులు పాల్గొన్నారు

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

– మద్యం అధిక ధరకు విక్రయించరాదు : డిపిఅండ్ఈఓ సుధీర్‌బాబు





**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 22, ప్రభాతవార్త:**
చెక్‌పోస్ట్‌లవద్ద విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది తమ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని డిపిఅండ్ఈఓ(డిస్టిక్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్) సుధీర్‌బాబు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ అధికారులు మెయింటేన్ చేస్తున్న రికార్డులను పరిశీలించారు.చెక్‌పోస్ట్ పరిసరాలను పరిశీలన చేశారు.చెక్‌పోస్ట్ కార్యాలయానికి అవసరమైన మౌళిక సదుపాయాలపై సిఐ చంద్రశేఖర్‌నాయుడిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌ల మీదుగా కర్ణాటక మద్యం తరలివెళ్ళడం చాలావరకు తగ్గిందన్నారు.ప్రభుత్వం ద్వారా విక్రయిస్తున్న మద్యాన్ని ఎంఆర్‌పి ధరకే విక్రయించాలన్నారు.ఒక్క రూపాయి ఎక్కువగా విక్రయించినా తమకు సమాచార ం ఇవ్వాలన్నారు. నాణ్యమైన మద్యం సరసమైన ధరకే ప్రజలకు అందించడం ప్రభుత్వం లక్ష్యమన్నారు.చెక్‌పోస్ట్‌ల వద్దవున్న సిసికెమెరాలను జిల్లా,రాష్ట్రస్థాయి కార్యాలయాలకు అనుసంధానం చేస్తామన్నారు.కావున ఎక్సైజ్ సిబ్బంది ఎటువంటి అవినీతికి తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎస్ఐ షేక్ ఇస్మాయిల్,బార్డర్ మొబైల్‌పార్టీ ఎస్ఎం భాష ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా.. పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్22, ప్రభాతవార్త**
లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శుద్ధిచేసిన నీటితో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

:-జనరల్ మేనేజర్ జూపల్లి పురుషోత్తం





**రచ్చుమ ర్రి(మంత్రాలయం), డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో ఉన్న ప్రజలు శుద్ధిచేసిన నీటిఇని తాగడంద్వారా తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ జూపల్లి పురుషోత్తం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక ప్రార్ధనలు చేసి రిబ్బన్ కత్తిరించి ఈ ప్లాంట్‌ను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమచుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఎటువంటి వ్యాధులు, రోగాలు రావన్నారు. ఈ వాటర్‌ప్లాంట్ ద్వారా 24 గంటలు తాగునీరు అందిస్తామన్నారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సిఎస్ఐ సంఘపెద్దలు పురుషోత్తంను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, ముజీబ్, తిరుమలనాయుడు సంఘపెద్దలు దేవమణి, బొజ్జప్ప, హుసేన్, యేసేబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో చేపట్టే ధర్నాను విజయవంతం చేద్దాం

– ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు గూళ్యం యల్లప్ప

**హాలహర్వి, డిశంబర్22, ప్రభాతవార్త;** డా.బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఆలూరులో ధర్నా చేపట్టడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు గూళ్యం యల్లప్ప పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన హాలహర్విలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం విడ్డూరమన్నారు. భారత రాజ్యాంగం రాసిన మహానీయుడు అంబేద్కర్‌అని అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, బడుగు, బలహీనర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. అలాంటి మహానీయుడు అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. అంబేద్కర్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ఆలూరులో చేస్తున్న ధర్నాకు ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వేసి నివాళ్లులు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

అంబేద్కర్ స్పూర్తి కేంద్రంలో పివి.రావు చిత్రపటానికి పూలమాల



**ఆత్మకూరు, డిసెంబర్22, ప్రభాతవార్త:** పివి.రావు ఆశయాల కోసం మాలలందరు ఐక్యంగా ఉద్యమించే విదంగా ముందుకు వెళ్తామని పివి.రావు రాష్ట్ర మాలమహానాడు నాయకులు మల్లె ఏలిషా, శీలం శేషు, మురహరి మల్లయ్య, కేశవులు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర స్పూర్తి కేంద్రంలో పివి.రావు 19వ వర్ధంతి వేడుకల సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ చేయరాదని వ్యతిరేకిస్తూ మాలజాతి కోసం నిరంతరం పోరాటం చేయడానికి మాలమహానాడు సంఘం స్థాపించి ఉద్యమానికి ఊపిరి పోసిన పివి.రావు సేవలు ఎంతో గొప్పవని కొనియడారు. పివి.రావు అసలు పేరు పోతుల విజ్ఞేశ్వేరావు అన్నారు. ప్రతి ఒక్కరు పివి.రావు అని పిలవడం జరుగుతుందన్నారు. మాలల హక్కుల కోసం ఉద్యమ బాటలో ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి పోరాట ఉద్యమంతో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టేందుకు మాలలందరు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు నాయకులు నాగేంద్ర, సురేష, చంటన్న, స్వామిదాసు, విశ్వనాద్, గిరిజన సంఘం నాయకులు నరసింహనాయక్, తదితరులు పాల్గోన్నారు.

# గుండెపోటుతో పల్లె వెలుగు దినపత్రిక పాత్రికేయుడి మృతి

– పాత్రికేయుడి మృతి పట్ల సంతాపం తెలియజేసిన నాయకులు



**గడివేముల, డిశంబర్22, ప్రభాతవార్త;** గడివేముల మండలానికి చెందిన పల్లె వెలుగు దినపత్రిక, తెలుగుప్రభ విలేకరి మహబూబ్‌బాషా(48) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో మృతిచెందాడు. గత నాలుగు రోజుల నుంచి జ్వరం, అస్వస్థతతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స తీసుకుని కోలుకున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఐ యామ్ బ్యాక్ అంటూ వాట్సప్ స్టేటస్ కూడా పెట్టారు. అయితే ఆదివారంనాడు అకాల మరణంతో కుటుంబ సభ్యులు, తోటి విలేకరులు శోకసంద్రంలో మునిగిపోయారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మహబూబ్‌బాషా సుపరిచితులు. చివరిసారి ఆయనను చూడడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆయన ఏపీయూడబ్ల్యూజే సభ్యుడిగా పాత్రికేయ రంగానికే వన్నెతెచ్చిన వ్యక్తిగా పేరు గడించారని పలువురు విలేకరులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం బాధాకరమని వాపోయారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**కొత్తపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల మీకు మీపై అధారపడ్డ కుటుంబానికి ఎంతో క్షేమకరమని కొత్తపల్లి ఎస్ఐ ఎం కేశవ వాహనదారులకు సూచించారు. ఆయన ఆదివారం మండలంలోని దుద్యాల గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రహదారుల భద్రత జీవితాలకు రక్షణగా నిలుస్తుంది అన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్‌లో మాట్లాడకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్‌నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలుంటాయని పేర్కొన్నారు. నియమ నిబంధనలు ఉల్లఘించిన 16 మంది వాహనదారులకు రూ.2160లు జరిమాన విధించడం జరిగిందన్నారు.

# తిరుపతయ్య మృతికి నివాళులర్పించిన పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి



**కొలిమిగుండ్ల, డిసెంబర్22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామానికి చెందిన మారెం తిరుపతయ్య(45) అనే వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. అయితే తిరుపతయ్య డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా సమితి అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి బెలుం గ్రామానికి వెళ్లి తిరుపతయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తదనంతరం మృతుడి అంత్యక్రియల ఖర్చులకు రూ.25వేలు తిరుపతయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

# వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తాం



**కొత్తపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఆదర్శ భారత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని కొత్తపల్లి ఆదర్శ భారత్ గ్యాస్ ప్రతినిధి నిఖీల్ తెలిపారు. ఆయన ఆదివారం మాటాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి గ్యాస్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని గ్యాస్ సిలిండర్ బుక్‌చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటివద్దకు డెలివరీ చేస్తున్నామన్నారు. మండలంలో 3600 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. గ్యాస్ వినియోగదారులు మొబైల్ ఫోన్‌లో వచ్చిన ఓటిపి ద్వారానే భద్రత తనిఖీ పొందాలన్నారు. గడువు ముగిసిన రెగ్యులేటర్‌లను, గ్యాస్ పైపులను మార్చాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందాలంటే ప్రతి వినియోగదారులు ఈకెవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈకెవైసీ పూర్తికాని యెడల ఉచిత పథకాలకు అర్హులు కాదని తెలిపారు. భారత్ గ్యాస్‌లో ఏవైనా ఇబ్బందులు వుంటే తమ దృష్టికి తేస్తే పరిష్కరిస్తామన్నారు.

# డ్రోన్ కెమెరాలతో నిఘా



**పాములపాడు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి సూచనలతో పాములపాడు గ్రామ శివారులో నేరాల నియంత్రణకు పాములపాడు పోలీస్ నిఘా యంత్రాంగం పకడ్భందిగా చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగింది. ఈకెమెరాల ద్వారా పేకాట అడుతున్న వారిని, మద్యం సేవిస్తున్నవారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటన స్థలాలకు వెళ్లకుండా తాము ఉన్నచోటు నుంచే పసిగట్టి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నంద్యాల

# రైతులు పంట భీమా నమోదు చేసుకోండి



**వెలుగోడు, డిసెంబరు22, ప్రభాతవార్త:** రైతులు సాగు చేసిన పంటలకు డిసెంబరు మాసం చివరిలోగా భీమా నమోదు చేసుకోవాలని ఏఓ పవన్‌కుమార్ సూచించారు. అదివారం వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని బోయరేవుల గ్రామాలలో రబీ సాగు చేస్తున్న వరి నారుమడులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటికే నీటి సౌకర్యం పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో రైతులు రబీ వరిసాగుకు సిద్దమౌతున్నారన్నారు. గత కొన్ని రోజుల నుండి రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోయాని దాని ప్రభావం వరినారుమడులపై ఉందని, దాని ద్వారానారును సంరక్షించుకుంటూ అరోగ్యంగా పెరిగి సకాలంలో చేతికి వచ్చేలా రైతులు జాగ్రత్తలు వహించాలన్నారు. రైతులు పొలంలో నారుమడులు నాటే వరకు రైతులు తగిన మెళకువలు పాటించాలన్నారు. ఒక ఎకరా నారుమడికి నత్రజని 2కిలో , భాస్వరం 2 కిలో పొటాష్ 1 కిలో, పశువుల ఎరువు లేక వర్మీకంపోస్ట్2 క్వింటాలు, నత్రజని 1 కేజి మ్యాంకోజెట్ ప్లెస్ కార్బెండిజమ్ 2 గ్రా జింకు దాతు లోపంనివారణ పాటు జింక్ సల్ఫేట్ 500గ్రా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్‌రెడ్డి, రామకృష్ణలు, రైతులు వీరభద్రుడు, శ్రీరాములు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన గని
# యజమానుల రిలే నిరాహార దీక్ష



**కొలిమిగుండ్ల, డిసెంబర్22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాయల్టీ చెక్‌పోస్టు వద్ద గత ఐదు రోజుల నుండి గనుల యజమానులు, ట్రాక్టర్, లారీ యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు దీక్ష చేస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి దీక్ష చేస్తున్న శిబిరానికి వివిధ గ్రామాల నుండి నాయకులు, గనుల యజమానులు వచ్చి దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలియజేస్తున్నారు. ఈ దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపిన వారు కనకాద్రిపల్లె వీఆర్ లక్ష్మిరెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, పెట్నికోట సత్యనారాయణరెడ్డి, మీర్జాపురం టీడీపీ నాయకుడు వేణు యాదవ్, బిజ్జం భాస్కర్‌రెడ్డి తదితర గ్రామాల నాయకులు, గనుల యజమానులు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు ఈ దీక్షకు వారు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

# క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు



నంద్యాల టెక్కె, డిసెంబర్ 22, ప్రభాతవార్త: క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని శాంతిమార్గంలో జీవిస్తు ఆ ప్రేమా మూర్తి అడుగుజాడల్లో పయనిద్దామని రైట్ రెవ.మధుకర్ బాబు సందేశమిచ్చారు. ఈసందర్బంగా ఆయన సెమిక్రిస్మస్ వేడుకల్లో భాగంగా మునగాలలో క్యాండిలైట్ సర్వీసులో పాల్గొని మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని పేర్కొన్నారు. శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు జ్ఞానవరం, ప్రభుదాస్, శ్రీనివాసులు, సంఘ కాపరి, సంఘ సభ్యులు పెద్దన ఎత్తున పాల్గొన్నారు.

# నేడు నగరపాలకలో స్థానిక సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. తమ కాలనీల్లో ఏవైన సమస్యలుంటే వచ్చి ఫిర్యాదుచేయవచ్చని నగర ప్రజలకు సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ఉంటుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

# బస్తీ హైందవ సమ్మేళనాలు



**కరూ నలు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ దేవాలయల విముక్తికోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న జరిగే హైందవ శంఖారావం కోసం ఛలో విజయవాడ పేరుతో ఆంధ్రప్రదేశ్ మొత్తం నుండి లక్షలాదిగా హిందువులు తరలిరావాలని నగరంలోని 50 బస్తీల్లో బస్తీ హైందవ సమ్మేళనాలు నిర్వహిస్తు విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ విజయవాడలో గన్నవరం విమానాశ్రయం వద్ద గోకరాజు గంగరాజుగారి 75 ఎకరాల స్వంత స్థలంలో సభా కార్య క్రమాలు జరుగుతాయన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి 10 వేల కార్లు, 10 వేల బస్సులు, 15 రైళ్ళల్లో హిందువులను తరలిస్తున్నారని వచ్చిన వారందరికి భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# నేత్ర వైద్యుల ప్రాంతీయ వైజ్ఞానిక సదస్సు



**నంద్యాల టెక్కె, 22 డిసెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మధుమణి ఆస్పత్రి సమావేశ మందిరంలో ఆదివారం నేత్ర వైద్యుల ప్రాంతీయ వైజ్ఞానిక సదస్సు ఏర్పాటు చేశారు. నంద్యాల, కర్నూలు జిల్లాల నేత్ర వైద్యుల సంఘాల నిర్వహణలో కంటిలో గ్లకోమా సమస్యలపై ఏర్పాటు చేసిన ఈసదస్సును ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి.రవికష్ణతోపాటు వైద్యులు డా.నర్సిరెడ్డి, డా.లక్ష్మీసౌజన్య, డా.చంద్రశేఖర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. సదస్సులో డా.రవికృష్ణ మాట్లాడుతూ అన్ని విభాగాల వైదుయలు నిరంతరం వైజ్ఞానిక సదస్సులు నిర్వహించడం ద్వారా తమ వైద్య విజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవచ్చన్నారు. ఆధునిక వైద్య విధానాలు, నూతన పరికరాల గురించి అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. నేత్ర వైద్యులు డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.సంజీవ , డా.సుబ్బారెడ్డి డా.జగన్మోహన్ మాట్లాడుతూ యువ నేత్ర వైద్యుల కోసం నిరంతరం వైద్య సదస్సులు నిర్వహిస్తామని తద్వారా ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన నేత్ర వైద్యులు పాల్గొన్నారు.

# నార్లాపురం నూతన మస్‌జిద్ ప్రారంభం

--ప్రారంభానికి హాజరైన జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, అష్రఫ్ ఫైజి, అబ్దుల్‌రహ్మాన్



**వెల్దుర్తి, డిసెంబర్22, ప్రభాతవార్త:** మండలంలోని నార్లాపురం గ్రామంలో ఆదివారం మస్‌జిదె సలఫియ్యా అహ్లె హదీస్ అనే నూతన మస్‌జిద్‌ను ముస్లిం పెద్దలు, ఆధ్యాత్మిక వేత్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి యం.సుబ్బరాయుడు, ప్రసంగీకులు ఫజీలతుష్ షేక్.అబ్దుర్ రహ్మాన్ ఉమ్రి హాఫిజహుల్లాహ్, షేక్.అబ్దుర్‌రహ్మాన్ హాఫిజహుల్లాహ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, పరమత సహనం పాటించాలన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం యం.సుబ్బరాయుడు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సమిష్టిగా మస్‌జిద్‌ను ఈ గ్రామంలో ఏర్పాటుచేసుకోవడం శుభపరిణామం అన్నారు. మస్‌జిద్‌ల నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

# ద్విచక్ర వాహనం కారు ఢీ



**బనగానపల్లె, డిసెంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామం వద్ద ద్విచక్ర వాహనం, కారు ఢీ కొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్ని ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వెలుతున్న అదే గ్రామానికి చెందిన రహిమాపురం మద్దిలేటి(60) అనే వ్యక్తి మృతి చెందాడు. కాగా ఈ ప్రమాదంలో మరో ఇద్దరు గాయాలపాలయ్యారు.

# కరెంట్ చార్జీల బాదుడు పై వైసీపీ పోరుబాట



**బనగానపల్లె, డిసెంబర్22, ప్రభాతవార్త:** వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్ పై నిరసన స్వరం వినిపించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చిన సందర్భంగా ఈనెల 27వ తేది శు క్రవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బనగానపల్లె విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ప్రజల తరుపున నిరసన స్వరం వినిపించేందుకు శుక్రవారం ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుండి ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి తెలిపారు. కావునా కూటమి ప్రభుత్వం ప్రజల పై మోపుతున్న కరెంట్ బిల్లుల భారాన్ని గుర్తించి ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కదలివచ్చి ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి కోరారు.

# గుర్తుందా మీకు...

- నాడు పల్లెలో రైతు ఇంట్లో రాజసం
- వ్యవసాయానికి తోడు
- నేడు యాంత్రీకరణతో..
కనుమరుగవుతున్న ఎడ్లబండ్లు

జోడెడ్ల బండి గుర్తుందా నాడు గ్రామాల్లో.. రైతుల ఇంట ఉండేవి. అప్పట్లో మంచి ఎడ్లజత బండి ఉండడం సామాజిక హోదాగా భావించేవారు. రైతు కుటుంబాలు ఎడ్లను కన్నబిడ్డలా బండిని జాగ్రత్తగా చూసుకునేవారు. పల్లెటూరులో ఎడ్లబండి పై.. వెలుతూ మంచి అనుభూతిని పొందేవారు. పూర్వం రైతులకు చేదోడుగా ఉన్న ఎడ్లబండ్లు యాంత్రీక విప్లవంతో కనుమరుగవుతున్నాయని ఆ తరం రైతులు చెబుతున్నారు.



**బనగానపల్లె, డిసెంబర్22, ప్రభాతవార్త:** పశువుల ఎరువు పొలాలకు తరలించడం, వ్యవసాయ పనిముట్లు సాగుభూమిలోకి తీసుకువెళ్లేందుకు పంటలు, వరిగడ్డి ఇళ్లకు తెచ్చుకోవడానికి ఎడ్లబండినే ఉపయోగించేవారు. ఎడ్లబండి లేకుండా వ్యవసాయం నడిచేదికాదు. ఇంకా పెళ్లిళ్లకు, తీర్థయాత్రలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి. ఇంట్లో పెళ్లి అయితే వీధిలో ఉండే ఎడ్లబండ్లను అన్నింటిని కట్టి తంతుకో తమ వంతు సహకారం అందించేవారు. క్షేత్రాలకు వెళ్లాలంటే కూడు కట్టి ఎడ్లబండ్లను అలంకరించి వాటిలోనే ప్రయాణించేవారు.

ట్రాక్టర్లు వచ్చాక బండ్లు మాయం : వ్యవసాయానికి ట్రాక్టర్లు వచ్చాక ఎడ్లబండ్ల వాడకం క్రమంగా తగ్గుతూ వచ్చింది. 25ఏళ్ల క్రితం వరకు గ్రామాల్లో భూస్వాములకు, పెద్దరైతులకు మాత్రమే ట్రాక్టర్లు ఉండేవి. చిన్న రైతులు ఎడ్లబండ్లతోనే వ్యవసాయం చేసుకునేవారు. వ్యవసాయం యాంత్రీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో గ్రామాల్లో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, బ్యాంకులు రైతులకు ట్రాక్టర్ కొనుగోళ్లకు రుణాలు ఇవ్వడంతో అన్ని గ్రామాల్లో ట్రాక్టర్ల సంఖ్య బాగా పెరిగింది. వ్యవసాయ పనులన్నింటికి ట్రాక్టర్లు అందుబాటులోకి వచ్చాయి. పశుగ్రాసం, కూలీల కొరత తదితర కారణాల వల్ల రైతులకు పశుపోషణ భారమైంది. దాదాపు రైతులందరూ పశువులను అమ్మి వ్యవసాయ పనులన్ని కిరాయి ట్రాక్టర్లతో చేయించుకుంటున్నారు. దీంతో ఎడ్లబండ్లకు కాలం చెల్లుతుంది. బనగానపల్లె మండలంలో ఉన్న గ్రామాల్లో కేవలం వందల ఎడ్లబండ్లు మాత్రమే మిగిలాయి ఉన్నాయి.

# ఆదోనిలో రోడ్లపై ఉన్న అక్రమ కట్టడాలు తొలగిపోయేనా..?

**- రోడ్లకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారుల బతుకులు మారేనా...?**

**ఆదోనిలీగల్, డిశంబర్22, ప్రభాతవార్త;** రెండో ముంబాయిగా పేరు పొందిన ఆదోని పట్టణంలోని రోడ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. విశాలంగా ఉన్న రోడ్లు కూడా ఇరుకుగా తయారై ఆక్రమణకు గురయ్యాయి. ఆదోని మున్సిపాలిటీ అధికారులకు అందరికీ తెలిసిన విషయమే. ఏదేమైనా ప్రస్తుతం ఆదోనిలో పరిస్థితులు ఆగమ్యగోచరంగా ఉన్నాయి. ఆదోని అభివృద్ధి శూన్యంగా మారిందని ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికైనా ఆదోని పట్టణాభివృద్ధిపై రాజకీయ నాయకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రోజురోజుకు ఆదోని పట్టణ ట్రాఫిక్ సమస్య భయంకరంగా మారింది. బైపాస్ రోడ్డు సమస్య పరిష్కారమైతే కానీ ఆదోని పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందే. ఇప్పటికైనా రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణాభివృద్ధిని ప్రస్తుత పాకులు పట్టించుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రాక..



**కొలిమిగుండ్ల, డిసెంబర్22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద గత ఐదు రోజుల నుండి నాపరాతి కార్మికులు మరియు గని యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు, ట్రాక్టర్, లారీ యజమానులు మరియు డ్రైవర్లు చేస్తున్న దీక్ష కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం ఉదయం 10గంటలకు బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద జరుగుతున్న దీక్ష శిబిరం వద్దకు రానున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి తెలియజేశారు. కావునా నాపరాతి సమస్యలు తెలియజేయుటకు గనులు ఉన్న ప్రతిఒక్కరు హాజరై తాము ఎదుర్కొంటున్న సమస ్యలను మంత్రి దృష్టికి తీసుకురావచ్చని మండల గని యజమానులు, కార్మికులకు ఆయన తెలియజేశారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలను నిలిపివేసిన పోలీసులు




**కర్నూలు అర్బన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కర్నూల్ టౌన్ సి క్యాంపు సెంటర్ నందు రాత్రి 9 గంటలకు ట్రాఫిక్ పోలీస్ నియంత్రణ కేంద్రం దగ్గర డీఐజీ ఆదేశాల మేరకు ఆర్ఎస్ఐ హుస్సేన్ అహ్మద్ తమ సిబ్బందితో రాత్రి 9 గంటల సమయంలో అనూహ్యంగా టు వీలర్స్ వాహనాలను ఆపడం జరిగింది. వాహనదారులు మా వాహనాలను ఎందుకు ఆపినారని అడగగా ఆయన డీఐజీ ఆదేశాల మేరకు వాహనాలకు రెండు వైపులా నంబర్ ప్లేటూ కచ్చితంగా ఉండాలని లేని వాహనాలను నిలిపివేయమని ఆదేశాలు వచ్చినందున వాహనాలు నిలిపామని తెలిపారు. అయితే ఇలా అర్ధాంతరంగా రాత్రి వేళలో ఆపడం తో మేము చాలా దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు అడగగా కొందరు నంబర్ ప్లేట్లు ఒకవైపు ఉన్న మాకు సమయం ఇస్తే ఇటువంటి పొరపాటు చేయకుండా ఉంటామని అడిగిన దాదాపుగా 42 పైన వాహనదారులను నింపి వేశారు. మేము చాలా దూరం పోయే పరిస్థితి ఉందని ఎన్నో ప్రయాసలు పడాల్సి వస్తుందని అడగగా అది కారుల ఆదేశాల మేరకే వాహనాలను నిలిపివేశామని ఈ సమయంలో ఇవ్వడం కుదరదని కావున రేపు వాహనాలకు రెండు వైపులా నంబర్ ప్లేట్లు బిగించి తీసుకపోవాలని వాహనదారులకు పోలీసు వారు తెలిపారు. ఇదే విషయమై విలేఖరి ఆర్ ఎస్ ఐ హుస్సేన్ అహ్మదు ను వివరణ అడగగా ఈ సమయంలో వాహనాలను ఇవ్వడం కుదరదని ఉదయం నంబరు ప్లేటు బిగించుకొని చలానా వేసి బండ్లు ఇవ్వడం జరుగుతుందని పై అధికారులకు ఈ విషయం చర్చించి వారి ఆదేశానుసారం వాహనాలను ఇవ్వడం జరుగుతుందని ఆర్ఎస్ఐ తెలిపారు.



## పాఠశాలకు క్రీడాసామాగ్రి విరాళం

**- దాతను సన్మానించిన పీఠాధిపతి**



**మంత్రాలయం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిమళ విద్యానికేతన్ పాఠశాలకు దాత సుబ్బానరసింహ క్రీడాసామాగ్రిని విరాళంగా అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కోణాపూర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ తదితర దాదాపు ఆరు క్రీడలకు సంబంధించి సుమారు రూ.1,20,000 లక్షలు విలువగల క్రీడాసామాగ్రిని ఉచితంగా అందజేశారు. సమాచారం తెలుసుకున్న శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు దాత నరసింహను శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిని ్సపల్ ఈరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం వైద్యశాల నర్సు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



**శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబర్22, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా దోర్నాల పరిదిలో శ్రీశైలదేవస్థానం వైద్యశాలలో నర్సుగా విధులను నిర్వర్తిస్తున్న మల్లికా ఆదివారంనాడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైంది. శ్రీశైలంకు చెందిన మల్లికా తన భర్తతో కలసి కారులో కర్నూలు వెళ్లి వస్తు ఉండగా కారు టూరిస్ట్ బస్సును డికోట్టడంతో ప్రమాదం జరిగింది. సంఘటన స్థలంలోనే మల్లిక మృత్యువాతపడింది. భర్త, పాప క్షేమంగా బయటపడ్డారు. దేవస్థానం వైద్యశాలలో మల్లిక పనిచేస్తుడడంతో అమె మరణవార్త క్షేత్రవాసులను, సహచర ఉధ్యోగులను కలవర పరిచింది. విషయం తెలుసుకున్న దోర్నాల పోలిసులు సంఘటన స్థలికి చేరుకోని వివరాలు అడిగితెలుసుకోని కేసు నమొదు చేసుకున్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం..



**కర్నూలు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్తః** క్లస్టర్ యూనివర్శిటి అనుబంధ జూనియర్ కళాశాల స్విలర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో గణిత దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి సిల ్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ అధ్యక్షత వహించగా క్లస్టర్ యూనివరి ్శటి రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఏ అంశాన్ని ఎంచుకున్నప్పటికి దానిపై అంకితభావంతో కృషిచేసినప్పుడే జీవితంలో అద్భుతంగా ఎదుగుతారని తెలిపారు. రామానుజన్ వంటి గణిత మేధావి స్పూర్తితో కృషిచేసి కళాశాలకు దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ ఆకాంక్షించారు. కార్యక్మమంలో గణిత విభాగాధిపతి చంద్రశేఖర్, గణిత అధ్యాపకులు డా.ఓబులేసు, ఎన్ సురేష్‌లతో పాటు క్లస్టర్ యూనివర్శిటి డీన్ ఎగ్జామ్స్ డా.కె నాగరాజ శెట్టి, డీన్ ఎకడమిక్ డా.మహమ్మద్ వాయజ్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా.హెచ్ అక్తర్‌బాను, ఆర్థికశాస్త్ర ఇంచార్జి డా.ఎల్లా కృష్ణ, కామర్స్ అధ్యాపకులు డా.దలవాయి శ్రీనివాస్, రాఘవేంద్రారెడ్డి, డా.ఆర్ బాలకృష్ణయ్యశెట్టి చరిత్ర అధ్యాపకులు డా.ఎం నాగ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకర్‌ను ఢీకొన్న.. స్కూటర్

**- ఓ వ్యక్తి మృతి..పోలీసుల కేసు నమోదు**

**మాలపల్లి(మంత్రాలయం), డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామ సమీపంలోఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతిచెందాడు. మాధవరం హెడ్‌కానిస్టేబుల్ వీరేష్ తెలిపిన వివరాల మేరకు రచ్చుమర్రి గ్రామానికి చెందిన మజ్జిగ నాగేంద్ర(40) అనేవ్యక్తి స్కూటర్‌పై మాలపల్లి గ్రామానికి వెళుతుండగా రోడ్డుపక్కన ఆగివున్న నీటిట్యాంక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈసంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. స్థానికులతో వివరాలు సేకరి ంచారు. మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.



## నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓ వరం

**వెలుగోడు, డిసెంబరు22, ప్రభాతవార్త** నిరుపేదల ప్రజలు అనారోగ్యానికి గురై అర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితులకు సీఎం సహాయనిధి ఓ వరం లాంటిదని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం వేల్పనూరు స్వగృహంలో 22మంది బాధితులకు రూ. 44,58,000ల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు శ్రమిస్తూ ఉంటారన్నారు. రోగాల బారిన పడి ఎంతో డబ్బు వెచ్చించిన వారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను రెండు సమానంగా అమలు చేసి సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందదన్నారు. ఈ కార్యక్రమంలో బన్నూరు రామలింగారెడ్డి, బాధితులు పాల్గొన్నారు.



## లక్ష్మీపల్లి సుంకులమ్మ దేవాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే.. కెఇ శ్యాంబాబు పూజలు

**- లక్ష్మీపల్లి గ్రామంలో సుంకులమ్మ దేవాలయ విగ్రహా ప్రతిష్టకు పత్తికొండ ఎమ్మెల్యే తెదేపా నాయకులు హాజరు..**

**వెల్దుర్తి, డిసెంబర్22, ప్రభాతవార్త** మండలంలోని శ్రీరంగాపురం పంచాయతీ మజారా గ్రామమైన లక్ష్మీపల్లిలో నూతనంగా నిర్మించిన సుంకులమ్మ దేవాలయంలో ఆదివారం విగ్రహా, ధ్వజస్తంభ, ప్రతిష్ట కార్యక్రమాలకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును మండల, గ్రామ తెదేపా నాయకులు మేళ తాళాలతో సాదరంగా ఆహ్వానించారు. ఆలయంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్‌యస్ కార్యక్రమములో పిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, డిశంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి** ఈనెల 23వ తేదిన సోమవారము నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమము ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు కలెక్టరు రాజకుమారి తెలిపారు. ప్రజా సమస్యలపరిస్కారానికి ప్రజల నుంచి అర్జిలు స్వీకరి ంచే ప్రక్రియను పబ్లిక్ గ్రీవియన్సు రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్‌యస్) ద్వారా చేపట్టన్నుట్లు అమె తెలిపారు. ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించే పబ్లిక్ గ్రీవియన్సు రెడ్రెస్సల్ సిస్టిం కార్యక్రమము ఈనెల 23న తేది ఉదయం 9.15గంటలకు జిల్లా అదికారులందరు హజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రముతో పాటు అన్ని డివిజన్.నియోజక వర్గాలు, అన్ని మండలాల్లో ఈకార్యక్రమము నిర్వహించడము జరుగుతుందని చెప్పారు



# కలలు మన సంస్కృతి : ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్తః** కలలు మన సంస్కృతి అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. కర్నూలు టౌన్ సి క్యాంపు సెంటర్ నందు లలిత కళా సమితిలో "జగదేక సుందరి సామ" పద్యనాటకం ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కలలు మన సంస్కృతి, కలలను మనకు చరిత్రను గుర్తుచేస్తాయని తెలిపారు. అనంతరం విశిష్ట ప్రతిభ చూపిన కళాకారులను శాలువతో సత్కారం బహుమతులు ప్రధానం చేశారు. కార్య క్రమం అనంతరం కళాకారులు టీజీవి కమిటీ అధ్యక్షులు గౌరు చరితారెడ్డికి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, టిజివి కళాకారులు పాల్గొన్నారు.